keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
బుధవారం 08, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# ఢీ అంటే ఢీ

- డిసెంబర్ 31 వరకు గొప్పదైన పార్టీ జనవరి 1నుంచి మారిందా ?
- సీఎం కేసీఆర్ పై ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తే సహించం
- బీ ఫారం పొంది పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు..
- వ్యక్తి కన్నా పార్టీ గొప్పది.. గీత దాటితే ఎంతటి వారినైనా వదిలిపెట్టం
- ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్యక్షతన వైరాలో ముఖ్యనేతల సమావేశం
- పొంగులేటి విచ్ఛిన్నకర విధానాలపై ధ్వజమెత్తిన అజయ్, తాతా మధు..

## పొంగులేటి వర్సెస్ బీఆర్‌యస్..

## దమ్ముంటే పార్టీకి రాజీనామా చెయ్యి..

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

**ఖమ్మం జిల్లాలో బీఆర్‌యస్,** మధ్య ఢీ అంటే ఢీ అనే పరిస్థితి ఏర్పడింది. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. వైరాలో జరిగిన సభలో మంత్రి అజయ్ పొంగులేటి చర్యలపై తీవ్రస్థాయిలో ధ్వజామెత్తారు. పొంగులేటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీ ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు బీఆర్‌యస్‌కి మిగతా 2లో..



## రైతు వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ

# 9న బ్లాక్ డే

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- అభివృద్ధి-ప్రజా సంక్షేమం విస్మరించిన కేంద్ర బడ్జెట్
- అర్థశాస్త్ర అధ్యాపకులు మోహన్ రావు

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :



కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతు వ్యతిరేకమని గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే చర్యలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ పిలుపుమేరకు ఫిబ్రవరి 9న జరిగే బ్లాక్ డే రైతులు విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు ఖమ్మం సుందరయ్య భవన్లో జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబా బు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో కార్పొరేట్ పరం చేసేందుకు ప్రయత్నం జరిగిందని వ్యవసాయ పరిశోధన రంగానికి డబ్బులు కేటాయించకపోవడం విదేశీ పరిశోధనలపై ఆధారపడి వ్యవసాయ ఉత్పత్తిని కొనసాగించే దుస్థితికి ఈ బడ్జెట్ కారణమవుతుందన్నారు ఉపాధి హామీ పథకానికి మిగతా 2లో..



## జాతీయ రహదారి సమస్యల పరిష్కారానికి

# ఎంపీ నామ చొరవ

- జాతీయ రహదారి సమస్యలపై కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ఎంపీలు
- ఎంట్రీ, ఎగ్జిట్స్, పట్టణాల రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు చేసిన అవిరల కృషి ఎట్టకేలకు ఫలించింది. జిల్లాలోని జాతీయ రహదారి సమస్యలపై ఎంపి నామ చేసిన పోరాటం సత్ఫలితాలను ఇవ్వడంతో సర్వత్రా మిగతా 2లో..




## సమాచార హక్కు చట్టంపై సంపూర్ణ అవగాహన

# పెంపొందించాలి

- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా.గుగులోత్ శంకర్ నాయక్..

(ఖమ్మంటౌన్-కెరటం న్యూస్) :

సమాచార హక్కు చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన పెంపొందించాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా. గుగులోత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005 పై ఏర్పాటు చేసిన అవగాహన మిగతా 2లో..



# ఢీ అంటే ఢీ



(మొదటిపేజీ తరువాయి..)

అడ్డు వస్తే ఆ ప్రవాహంలో కొట్టుకొని పోవడం ఖాయమన్నారు. వ్యక్తికన్నా పార్టీ గొప్పది నేనే గొప్ప అనుకున్నవాళ్ళు కాలగర్భం లో కలిసిపోయారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ వల్ల అధికారాలు అనుభవించి ఆయన కు వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటని ఫైర్ అయ్యారు . డిసెంబర్ 31 వరకు బీఆర్ యస్ ఓహో ఆహా అని కేసీఆర్ విధానాలు మెచ్చు కొన్న పొంగులేటి జనవరి 1 నుంచి కేసీఆర్, బీఆర్ యస్ పార్టీ పనికి రాకుండా పోయిందా ? అని ప్రశ్నించారు .పార్టీనుంచి బయటకు వెళ్లాలని నిర్ణయించుకొని పార్టీపై నిందలు వేసి సస్పెన్షన్ చేస్తే సింపతీ పొందాలని చూస్తున్న పొంగులేటి చర్యలను ప్రజలు అర్ధం చేసుకుంటున్నారని అన్నారు .ఇలాంటి వారిని పట్టించుకోవద్దని స్వయంగా సీఎం చెప్పిన విషయాన్నీ ప్రస్తావించారు . పార్టీఅనేది ఒక మహాసముద్రం పొంగులేటి అనేవాడు వ్యక్తి %ూ%తానే అంతా అనుకుంటే అహంకారం అవుతుంది. డబ్బుతో ఏదైనా కొనవచ్చునే మోగాని ప్రజల ప్రేమను కొనలేరని పువ్వాడ స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలు చాల విజ్ఞులు ఎవరిని ఎలా ఉంచాలో తెలిసిన చెతన్యం కలిగినవారు. అహంకారంతో వ్యవరించిన వారికీ ఎలా బుద్ది చెప్పాలో తెలుసునని పేర్కొన్నారు.

శ్రీనివాస్ రెడ్డి దూరం అవ్వడంతో పార్టీ కార్యకర్తల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు పార్టీ రంగంలోకి దిగింది . దీంతో ఒకపక్క పొంగులేటి ఉమ్మడిజిల్లాలో తన పర్యటనల జోరు పెంచగా అదే విధంగా పొంగులేటి వల్ల పార్టీ డామేజ్ కాకుండా నేతలు నడుం బిగించారు . ప్రత్యేకంగా వైరా నియోజకవర్గంలో ఎక్కువమంది స్థానిక సంస్థల ప్రతినిధులు పొంగులేటి వెంట నడుస్తుండటం మరికొంత మంది వెళతారని జరుగుతున్నా ప్రచారం నేపథ్యంలో అడ్డుకట్ట వేసే చర్యలకు ఉపక్రమించారు . మంగళవారం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్సీ జిల్లా టీఆర్ యస్ అధ్యక్షులు తాతా మధు లు పర్యటించారు . వైరాలో స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్యక్షత జరిగిన సమావేశంలో వారు పాల్గొని పొంగులేటి పార్టీ వ్యతిరేక చర్యలను దుయ్యబట్టారు . కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు .

ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ పార్టీ కంటే ఎవరు గొప్పకాదని శ్రీనివాస్ రెడ్డి సీఎం కేసీఆర్ పై చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు . శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం తల్లి పాలు తగి రొమ్ము గుద్దిన చందంగా ఉందని మండిపడ్డారు . ఆయనకు అన్ని విధాలుగా అండదండలు ఇచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడవడం ఆయన పతనానికి నాంది అవుతుందని హెచ్చరించారు .గీతదాటితే ఎవరిని వదిలి పెట్టమని , పార్టీ ఇచ్చిన బీ ఫారం పై ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులు పార్టీ వ్యతిరేతి కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ , డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం , డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు ,మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.





## రైతు వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ

# 9న బ్లాక్ డే

(మొదటిపేజీ తరువాయి..)

నిధులు కోత పెట్టి గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతుందని ఎరువులు సబ్సిడీని కుదించి రైతులపై మరింత భారం పెంచి వ్యవసాయానికి రైతులను దూరం చేసే కుట్ర కు వ్యతిరేకంగా రైతులందరూ ఉద్యమించాలని ఫిబ్రవరి 9న జరిగే బ్లాక్ డే కార్యక్రమంలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కేంద్ర బడ్జెట్ సంపూర్ణంగా అభివృద్ధి సంక్షేమం విస్మరించి కార్పొరేట్ బడ్జెట్ను ప్రవేశపెట్టిందని అర్థ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి మోహన్ రావు అన్నారు,మధ్యతరగతి వర్గాలను ఊరడించేందుకు ఆదాయ పన్ను విధానంలో మార్పులు తెచ్చినట్లు ప్రకటించిన ఆచరణలో మధ్యతరగతి వర్గానికి మేలు జరగదని అన్నారు, కార్పొరేట్ టాక్స్ లు తగ్గిస్తూ పేదలపై బారాలు వేస్తున్నారని ఆహార సబ్సిడీ తగ్గించడం వల్ల దేశంలో మరింతగా ఆకలి సమస్య వస్తుంది అని అన్నారు బడ్జెట్లో 20% వడ్డీలు చెల్లింపులకు సరిపోతాయని ఆదాయం లేకుండా ఖర్చు పెడతామని బడ్జెట్ లెక్కల్లో చూపారని దీని మూలంగా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వరరావు వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శి బిక్కసాని గంగాధర్ జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, కుసుపూడి మధు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ,రమణ తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై సంపూర్ణ అవగాహన

# పెంపొందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

సదస్సులో ఆయన పాల్గొని అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 5 (1) 5 (2) ప్రకారం ప్రతి ప్రభు త్వ కార్యాలయంలో సెక్షన్ 4(1) బి సమాచా రాన్ని తప్పనిసరిగా పొందుపరచాలని అన్నారు. సమాచార హక్కుచట్టం సెక్షన్ 6(1) ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని, సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల ప్రజా సమాచార అధికారులపై ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబు దారితనతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో ఇవ్వాలని, అలా సకాలంలో సమాచారం ఇవ్వని కారణంగా కమిషన్ నేరుగా ప్రజలు, ఆయా శాఖల పౌర సమాచార అధికా రులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు అందుబా టులో ఉంటుందన్నారు. ఆయా జిల్లాలకు సం బంధించిన కేసుల విచారణ ప్రక్రియ నిర్వ హించి దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగుతుందని ఆయన తెలిపారు. సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం ఇవ్వని యె డల, మొదటి అప్పీల్ చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. 30 రోజుల వ్యవధిలో సమాచారం ఇవ్వని క్రమంలో సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకుంటే మొదటి అప్పిలేట్ అధికారి సమాచారం విచారణ చేపట్టి ఇప్పిం చాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

## జాతీయ రహదారి సమస్యల పరిష్కారానికి

# ఎంపీ నామ చొరవ

(మొదటిపేజీ తరువాయి..)

హర్షం వ్యక్తమవుతున్నది. ఎన్ హెచ్ 365బిజి జాతీయ రహదారిలో రెండు చోట్ల ఎంట్రీ, ఎగ్జిస్ట్ ఏర్పాటుతో పాటు మార్గంలోని పలు పట్టణాల పరిధిలోని అంతర్గత రోడ్ల విస్తరణకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, ఎంపీ నామ ఈ విషయమై గతంలో నితిన్ గడ్కరీని ప్రత్యేకించి, కలసి, సమస్యలను వివరించడంతో పాటు లేఖలు కూడా అందజేశారు. దీనిపై మళ్లీ తాజాగా మంగళవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి వద్దిరాజు రవిచంద్ర , సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలసి , ఈ విషయమై సత్వరమే చర్యలు తీసుకోవాలని లేఖలు అందజేశారు. నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, ఎంపీ నామ లేఖలో పేర్కొన్న విధంగా జాతీయ రహదారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ లకు సమాధానం ఇచ్చారు. ఖమ్మం- అశ్వారావుపేట జాతీయ గ్రీన్ఫీల్డ్ ( ఎన్హెచ్ 365బిబి) రహదారికి అంతర్భాగంగా నిర్మిస్తున్న ఖమ్మం - దేవరపల్లి ( ఎన్ హెచ్ 365బిజి) గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిలో కల్లూరు మండలంలోని లింగాల గ్రామం వద్ద, వేంసూరు మండలం వద్ద రెండు ఎంట్రీ, ఎగ్జిట్ ప్రొవిజన్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగింది. ఈ జాతీయ రహదారి హైదరాబాద్ - విజయవాడ (ఎన్హెచ్ 65 ), జగిత్యాల - కరీంనగర్ - వరంగల్ - ఖమ్మం (ఎన్హెచ్ 563 ) జాతీయ రహదారులను కలుపుతుంది. అంతేకాకుండా కాకినాడ పోర్టు చత్తీస్గఢ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక కారిడార్లకు కూడా ప్రధాన అనుసంధాన రహదారిగా కూడా ఉంటుంది.

అయితే వేంసూరు, సత్తుపల్లి పట్టణాలు, మండలాలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్యం, ఇతర అవసరాల కోసం విజయవాడ, రాజమండ్రి, హైదరాబాద్ నగరాలకు వెళ్లే క్రమంలో గ్రీన్ ఫీల్డ్ రహదారిని చేరుకోవడానికి 30 నుంచి 40 కిలో మీటర్ల దూరం అదనంగా ప్రయాణించాల్సి వస్తుంది. ఇది ప్రజలకు వ్యయం ప్రయాసలతో కూడిన భారంకావడంతో పాటు పర్యావరణ సమస్యలు కూడా ఏర్పడతాయని, అనవసరమైన ఇందన వృధా కూడా అవుతున్నందున రెండు చోట్ల ఎంట్రీ, ఎగ్జిస్ట్ ఏర్పాటు చేయాలని నామ కేంద్ర మంత్రిని కోరారు. అంతేకాకుండా ఈ జాతీయ రహదారి వెళుతున్న పినపాక, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి తదితర పట్టణాల పరిధిలోని అంతర్గత రోడ్లను విస్తరించడంతో పాటు మురుగు నీటి కాల్వలను పూర్తి స్థాయిలో నిర్మించాలని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరగా నితిన్ గడ్కరీ అందుకు సానుకూలంగా స్పందించారు. సత్వర చర్యలు తీసుకుంటామని ఎంపీ లకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయా పట్టణాలు, గ్రామాల ప్రజలు ఎంపీ నామకు కృతజ్ఞతలు తెలిపారు.

**తల్లాడ-పెనుబల్లి, సత్తుపల్లి రోడ్ల విస్తరణకూ సానుకులం**

ఖమ్మం- అశ్వారావుపేట సెక్షన్ ( ఎన్ హెచ్ 365 బిబి ) పరిధిలోని పినపాక, తల్లాడ పట్టణాలు మామిడి, ఇతర వాణిజ్య పంటల పరిశ్రమలతో అభివృద్ధి చెందుతున్నందున ఇక్కడి రోడ్డును వెడల్పు చేయాలని ఎంపీ లు కోరారు. ఇందుకోసం సుమారు రూ.40 కోట్లు అవసరముంటుందని లేఖ అందజేశారు. అలాగే పెనుబల్లి నుండి లంకపల్లి మధ్య కూడా రహదారిని విస్తరించాలని కోరారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులు, మామిడి, ఇతర వాణిజ్య పంటల ఉత్పత్తులకు సంబంధించిన వాణిజ్య పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయని, రోడ్డు వెడల్పుకు దాదాపు 65 కోట్లు దాకా అవసరముం టుందని నితిన్ గడ్కరీ కి వివరించారు. అదేవిధంగా ఇదే రహదారిలో ని సత్తుపల్లిలో సరైన డ్రైనేజీ సౌకర్యం లేదని, ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులు, మామిడి, ఇతర వాణిజ్య పంటలకు సంబంధించిన పరిశ్రమలున్నందున రోడ్డు విస్తరణ తో పాటు కాలువల నిర్మాణం, విస్తరణ పనులను మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం సుమారు రూ.40 కోట్లు అవసరం ఉంటుందని నితిన్ గడ్కరీ కి అందజేసిన లేఖలో నామ పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఈ ప్రతిపాదిత విస్తరణలు సుమారు 11 బ్లాక్ల స్పాట్లను కవర్ చేస్తాయని, వీటిని పోలీసు శాఖ కూడా గుర్తించిందని నామ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సెంట్రల్ లైటింగ్తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు అవసరమని మంత్రి దృష్టికి తీసికెళ్లారు.






# డబుల్ డెక్కర్ బస్సులు వచ్చేనయ్..

**- సూపర్ స్టైలిష్ లుక్, ఓపెన్ టాప్ కూడా**

**- ఏ ఏ రూట్లలో తిప్పలనే దానిపై త్వరలో స్పష్టత ఇవ్వనున్న ఆర్టీసి**

**- హామిని నెరవేర్చిన మంత్రి పువ్వాడ**

**- ప్రస్తుతం అందుబాటులోకి 10 బస్సులు**




(వనం నాగయ్య-కెరటం న్యూస్) : ఎప్పుడెప్పుడు డబుల్ డెక్కర్ బస్సులు ఎక్కాలా అని ఎదురు చూస్తున్న హైదరాబాద్ నగరవాసుల ఎదురుచూపులకు తెరపడే సమయం ఆసన్నమైంది. నగర రహదారుల మీద పరుగులు పెట్టేందుకు డబుల్ డెక్కర్ బస్సులు వచ్చేశాయి. ఇవి త్వరలోనే హైదరాబాద్ నగర రోడ్లపై పరుగులు తీయనున్నాయి. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. కాగా.. సూపర్ స్టైలిష్‌గా ఉన్న ఈ బస్సుల ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్..

నగరానికి విచ్చేసిన డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే నగర రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. గతంలో ఒక ప్రయాణికుడు మంత్రి కేటీఆర్ గారికి ట్విట్టర్ ద్వారా నగరంలో డబుల్ డెక్కర్ బస్సులు ప్రవేశ పెడితే బావుంటుంది అని సూచన చేశారు. స్పందించిన మంత్రి కేటిఆర్ గారు ఈ అంశాన్ని పరిశీలించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి ట్యాగ్ చేశారు.

### ఇచ్చిన మాట మేరకు..

నగరానికి డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ తీసుకొచ్చింది. ఇవి త్వరలోనే హైదరాబాద్ నగర రోడ్లపై పరుగులు తీయనున్నాయి. ఇక బస్సుల విషయానికొస్తే.. ఎలక్ట్రిక్ ఇంజిన్‌తో ఈ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఇప్పటికే టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చెప్పిన విషయం విదితమే.. అయితే.. అందులో 10 డబుల్ డెక్కర్ బస్సులుంటాయని ముందు నుంచే చెప్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సులను నగరానికి తీసుకొచ్చారు.

### ఓపెన్ టాప్, స్టైల్‌లో టాప్ క్లాస్...



బస్సులు నీలం రంగులో చూస్తూంటేనే ఎప్పుడెప్పుడు ఎక్కి.. అందులో ప్రయాణం ఆస్వాధించాలన్న కు తూహలం కలిగేలా స్టైలిష్‌గా ఉన్నాయి. ఇప్పటికే అందుబా టులో ఉన్న ఎలక్ట్రిక్ బస్సుల మాదిరిగానే.. కింది భాగంలో సీటింగ్ ఉండగా ఇందులో పైన కూడా అదనంగా సీటింగ్ ఉంది. పెద్ద పెద్ద అద్దాలతో ఎంతో హుందాగా.. ఉన్న ఈ బస్సులు అమెరికా లాంటి దేశాల్లో తిరిగే బస్సులను తలపిస్తున్నాయి. అయితే.. కొన్ని బస్సులకు ఓపెన్ టాప్ కూడా ఉంది. నగరంలో ప్రముఖ ప్రాంతాల మధ్య పరుగులు తీయనున్న ఈ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే వాళ్లు తమ జర్నీతో పాటు హైదరాబాద్ అందాలను ఆస్వాధించేలా బస్సులకు ఓపెన్ టాప్ ఇవ్వటం విశేషం. ఏ ఏ రూట్లలో ప్రయాణిస్తున్నాయన్న వివరాలు ప్రదర్శించేలా పెద్దగా డిస్‌ప్లే కూడా ఉండనున్నాయి. కాగా.. ఈ బస్సులు హైదరాబాద్‌కు చేరుకున్నట్టు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ట్విట్టర్ ద్వారా నగరవాసులతో పంచుకున్నారు. గతంలో మంత్రి కేటీఆర్‌కి ఇచ్చిన హామీ మేరకు డబుల్ డెక్కర్ బస్సులు హైదరాబాద్ చేరుకున్నాయని త్వరలోనే ఈ బస్సులు నగర రహదారులపై పరుగులు తీయనున్నాయని చెప్పుకొచ్చారు. ఏ ఏ రూట్లలో టిప్పాలనే అంశంపై ఇప్పటికీ సంస్థ అధికారులు ఒక అంచనాకు వచ్చరని, పార్టీ స్థాయిలో బస్సులు అందుబాటులో కి వచ్చాక పూర్తి వివరాలను సంస్థ ప్రకటించనుంది. ఇక ఈ బస్సుల ఫొటోలు చూసిన నెటిజన్లు.. తెగ షేర్లు చేస్తున్నారు. బస్సు చూస్తుంటే.. ఎప్పుడెప్పుడు ఎక్కి ప్రయాణం చేస్తామా అని వెయిట్ చేస్తున్నామంటూ కామెంట్లు పెడుతున్నారు.



## రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి 2శాతం

# నిధులు కేటాయించాలి

**- కోర్కెల దినం పాటించిన ఆర్టీసీ ఉద్యోగులు**

**- డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు**

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ అభివృద్ధి,విస్తరణ కోసం రెండు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో ఆర్టీసీ కార్మికులు కోర్కెల దినం పాటించారు. మంగళవారం ఉదయం ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసి) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఖమ్మంలో కార్మికులు కోర్కెల దినం పాటించారు. డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. రాష్ట్ర బడ్జెట్ లో 2శాతం నిధులు ఆర్టీసికి కేటాయించాలని, కేటాయించిన నిధులు ప్రతి నెలా ఆర్టీసికి చెల్లించాలని,బస్సుల పెంపుదలకు నిధులు కేటాయించాలని, ఆర్టీసి కార్మికులకు రెండు పే స్కేల్స్(వేతన సవరణలు) వెంటనే చేయాలని, కార్మికుల పై వేధింపులు ఆపాలని, పెంచిన పని భారం తగ్గించాలని, ఆర్టీసీ కార్మికుల పొదుపు సంస్థ సిసిఎస్ కు ఆర్టీసి ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించాలని, యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఖమ్మం డిపో కన్వీనర్ గుండు మాధవరావు నాయకులు గుర్రం రామారావు, బుగ్గవీటి లింగమూర్తి,బానోతు రవికుమార్, బానోతు మధు, పులిపాటి వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పద్మ, శైలజ, అన్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## అల్ మేవా జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన

# మంత్రి పువ్వాడ అజయ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఆల్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ను వి డి ఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, నగర మేయర్ పునుకొల్లు నీరజ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్ మేవా జిల్లా జనరల్ సెక్రటరీ షైక్ మదర్ సాహెబ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జమీరుద్దీన్, గౌరవ అధ్యక్షులు షైక్ నయీమ్, అడ్వైసర్ ఎండి సలీం, కోశాధికారి చాంద్ పాషా, అడిషనల్ జనరల్ సెక్రటరీ షైక్ ఖాదర్ బాబా, ఒమెన్ సెక్రటరీ ఎం డి ఫర్జానా, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ షైక్ మొయినుద్దీన్, ఐ టి సెక్రెటరీ ఎం డి ఖలీల్, ఎం డి జాకీర్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సయ్యద్ అలీ, షైక్ మదర్, షైక్ యాకుబ్, షైక్ ఖలీలుద్దీన్ పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) : స్థానిక ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తొలుత రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజం కోసం తన పిల్లలను సైతం చంపుకొని అంబేద్కర్ గారికి చదువుకై త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి ఆదర్శమూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ధర్మపత్ని అని మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య, కో కన్వీనర్లు బానోత్ బద్రు నాయక్, షేక్ అబ్దుల్ రెహమాన్, బచ్చల పద్మాచారి, పెరుగు వెంకటరమణ యాదవ్, మోతుకూరి వెంకటాచారి, హనుమంతు, మాల మహానాడు నాయకులు కే రామారావు, వీరన్న, జంగిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.





### మహిళ ఉద్యోగి సమత ఆత్మహత్యాయత్నానికి కారకులయిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి.టీఎన్జీవోస్

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్)

ఖమ్మం రూరల్ మండలంలోని మరెమ్మ తల్లి ఆలయంకు సంబంధించిన కమిటీ ఎంపిక విషయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ లో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమత అనే మహిళ పట్ల ఖమ్మం రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు ఫోన్ లో దురుసుగా, అసభ్యంగా మాట్లాడటంతో మనస్థాపం చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఇందుకు కారకులయిన అట్టి వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోస్ యూనియన్ స్టేట్ సెక్రెటరీ నందగిరి శ్రీను,మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శాబాసు జ్యోతి లు డిమాండ్ చేశారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమతను టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగులు పరామర్శించారు. అనంతరం హాస్పిటల్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నందగిరి శ్రీను మాట్లాడుతూ మహిళా ఉద్యోగి పట్ల అమర్యాదగా మాట్లాడటమే కాకుండా,మానసిక క్షోభకు గురి చేసిన వ్యక్తిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.లేని పక్షం లో ఉద్యోగులంతా ఐకాస గా ఏర్పడి ఉద్యమ కార్యాచరణను చేపడతామని హెచ్చరించారు.సమత ఉద్యోగి మాత్రమే కాదు.ఆమె టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంటని తెలియజేశారు. ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఉద్యోగి సమత కు న్యాయం చేయాలని కోరారు.



అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి.గౌతమ్ గారిని ఐడివోసి లో తన ఛాంబర్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖా ఉద్యోగులతో కలిసి టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి కారకులయిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించిన కలెక్టర్ వి.పి. గౌతమ్ తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉద్యోగి సమత ను హాస్పిటల్ కు వెళ్లి పరామర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ బుద్దా రామకృష్ణ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, జ్యోతి,స్వప్న,టౌన్ స్పోర్ట్స్, కల్చరల్ సెక్రెటరీ ఆర్.ఎన్.ప్రసాద్,వైరా యూనిట్ ప్రెసిడెంట్ స్వప్న,మల్లీశ్వరి,ఫారెస్ట్ ఫోరమ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్,వైస్ ప్రెసిడెంట్ ధారవత్ భాస్కర్,రఘునాధపాలెం మండలం ప్రెసిడెంట్ శిరణ్మయి పాల్గొన్నారు.



### మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు

# 5వేల కోట్లకు పెంచాలి

**- బడ్జెట్ సబ్ ప్లాన్ హామీ నిలబెట్టుకోవాలి**

**- ఆవాజ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ గౌస్**

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఆవాజ్ ఖమ్మం 3 టౌన్ కమిటి ఆధ్వర్యంలో షేక్ బాబు అధ్యక్షతన బుడిగెం కృష్ణమూర్తి భవనం యందు ఆవాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ బడ్జెట్ 5 వేల కోట్లకు పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా మైనార్టీ సంక్షేమానికి కేవలం 2,200 కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదని అన్నారు. గత బడ్జెట్లో కేటాయించిన 1702 కోట్లు కూడ పూర్తిగా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్లో కూడ పెద్దగా కేటాయించింది. ఏమీ లేదన్నారు. మైనార్టీల సంక్షేమానికి కనీసం 5 వేల కోట్లు కేటాయించి అందులో మైనార్టీ సంక్షేమానికి, మైనార్టీ కార్పొరేషను 2000 కోట్లు విడుదల చేసి నిరుద్యోగులకు స్ట్రీట్ వెండార్స్కు చిన్న చిన్న వృత్తులు చేసుకొనేవారికి మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్.కె. మస్తాన్, మహమూద్, ఖాదర్ బాబా, సత్తార్, ఇజ్జార్, గౌస్, మీరా తదితరులు పాల్గొన్నారు. ఇట్లు, మహ్మద్ గౌస్ ఆవాజ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నోట్: ఫోటోలు మెయిల్కు జతచేయనైనది.

# బహుజనులపై దాడులు అరికట్టాలి

(ఖమ్మం-కెరటం న్యూస్) :

బహుజనులపై జరిగిన ఆదిపత్య కులాల దాడులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య విన్నవించడం జరిగింది. మొన్న న్యాయవాద దంపతులపై ఆధిపత్య కులానికి చెందిన వ్యక్తులు అమానుషంగా,అత్యంత దారుణంగా దాడి చేశారు. వారిని అరెస్టు చేయకముందే ఈరోజు ఖమ్మం నగరంలో ఒక బహుజన ఉద్యోగస్తురాలైన సమత పై ఆదిపత్య వర్గానికి చెందిన కుల దురహంకారి అయినా బి ఆర్ ఎస్ రూరల్ మండల ప్రెసిడెంట్ బెల్లం వేణు విచక్షణ కోల్పోయి తీవ్రమైన మానసికంగా వేధింపులకు గురిచేసి ఆమె ఆత్మహత్యా ప్రయత్నం చేయటానికి కారణభూతులయ్యారు. ఈ విధముగా ఖమ్మం నగరంలో తరచూ ఆధిపత్య కులాలు అనగారిన కులాల పైన ఖమ్మంలో చేసే దాడులు నిత్య కృత్యమైనాయి. ఈ దాడులపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని, దాడులకు పాల్పడిన వ్యక్తులను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, మున్ముందు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ డాక్టర్ కె వి కృష్ణారావు, కో కన్వీనర్ షేక్ అబ్దుల్ రెహమాన్, భానోత్ బద్రునాయక్, పెరుగు వెంకటరమణ యాదవ్, దాసరి శ్రీను, బచ్చలి పద్మాచారి, ఐక్యవేదిక మహిళా నాయకురాలు ఉపేంద్రమ్మ,రమ్య పాల్గొన్నారు.





# కుడెల్లి జాతర ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే కందాళ సమీక్ష ..

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి సన్నిధిలో మహా శివరాత్రి పురస్కరించుకుని కూడేలి జాతర ఏర్పాట్ల పై ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించిన పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి గారు ఈసందర్భంగా మాట్లాడుతూ కూడేలి జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్క అధికారి తమ బాధ్యతగా ఈ జాతర ను విజయవంతం చేసే విధంగా పనిచేయగలరు.విఐపిస్ కంటే ముందుగా భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి.ఎక్కడ కూడా ఏ చిన్న ఇబ్బంది కలగకుండా చూడగలరు.



### ఉపాధి హామీ చట్టానికి అధికంగా

# నిధులను పెంచాలి..

**ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్**

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

ఉపాధి హామీ పథకానికి కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో అధికంగా నిధులను కేటాయించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మంలో ఎన్ఎస్పీ క్యాంపులోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సంగం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా రేపాకుల శివలింగం అధ్యక్షతన జరిగింది. 2020...21 బడ్జెట్లో కేటాయించిన నిధుల కంటే 2022... 23 బడ్జెట్లో కేవలం 60 వేల కోట్ల రూపాయలు కేటాయించడం వలన ఉపాధి హామీ చట్టాన్ని విరివేరియం చేసి రద్దు చేయడానికి పాలకులు కుట్ర పన్నుతున్నారని ఆయన విమర్శించారు. బడ్జెట్లలో తగినన్ని నిధులను కేటాయించి 200 రోజులు అన్ని దినాలను కేటాయించాలని రోజు వేతనం 600 రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య, కంకణాల అర్జున్ రావు, బీరెల్లి లాజరు, వీర్ల వెంకట అప్పారావు, రెంటాల యాదగిరి, చల్లా రాజు, పోరాకుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.